సాక్షి
శ్రీకాకుళం

మంగళవారం । 30 । జనవరి । 2024



సెబ్ ఏఎస్పీ బదిలీ

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏఎస్పీ(జేడీ) సీహెచ్.విజయనాగమణికంఠకు బదిలీ అయ్యింది. ఆయనను విశాఖ డీసీపీ(లా అండ్ ఆర్డర్)గా బదిలీ చేసినట్లు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



నేషనల్ ఖోఖో పోటీలకు ఇద్దరు..

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు రెయ్యి సరస్వతి, సుంకరి భావనలు స్కూల్‌గేమ్స్ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గగనకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది సోమవారం అభినందించారు.



మందస: వైఎస్సార్ ఆసరాలో థ్యాంక్ యూ సీఎం సార్ అంటూ వృద్ధురాలి ఉత్సాహం

న్యూస్‌రీల్

జనగణనకు గడువు పెంపు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జనగణనకు గడువు పెంచారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ నెల 29 సోమవారంతో గణన పూర్తి కావాల్సి ఉంది. తాజాగా ప్రభుత్వం ఫిబ్రవరి 4వ తేదీ వరకు కులగణనకు గడువు పెంచింది. జిల్లాలో ఇప్పటికే 88.88 శాతం గణనను పూర్తి చేశారు. జిల్లాలో 30 మండలాలు, నాలుగు పురపాలక సంఘాల పరిధిలో 732 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 12,502 క్లస్టర్లలో 7,40,223 గృహాల్లో 21,78,618 మందిని సర్వే చేయాల్సి ఉండగా సోమవారం సాయంత్రం వరకు 732 సచివాలయాల్లో 12,453 క్లస్టర్లలో 6,57,911 గృహాల్లో 17,81,777 మందిని సర్వే చేశారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి ఈ నెల 27న ప్రారంభమైన జేఈఈ ఆన్‌లైన్ పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు ఫిబ్రవరి ఒకటి వరకు కొనసాగనున్నాయి. ఎచ్చెర్ల వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ కేంద్రానికి మొదటి షిఫ్ట్‌లో 100 కి 99, రెండో షిఫ్ట్‌లో 100 కి 100 మంది హాజరయ్యారు. చిలకపాలెం శివానీ ఇంజినీరింగ్ కాలేజ్‌లో మొదటి షిఫ్ట్‌లో 100 కి 100, రెండో షిఫ్ట్‌లో 100 కి 100 మంది హాజరయ్యారు. రెండు రోజుల్లో 800 మందికి 792 మంది హాజరయ్యారు.

ఇంజినీరింగ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు రోజు తప్పించి రోజు ఫిబ్రవరి ఏడు వరకు జరుగనున్నాయి. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఐదు ఇంజినీరింగ్ బ్రాంచ్‌ల నుంచి 252 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

శ్రీకాకుళంలో జాబ్‌మేళా రేపు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా ఉపాధి కల్పనాధికారి వారి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన శ్రీకాకుళం బలగ హాస్పటల్ జంక్షన్‌లో ఉన్న డీఎల్‌టీసీ/ఐడీఐ శిక్షణ కేంద్రంలో జాబ్‌మేళా జరగనుందని జిల్లా ఉపాధి అధికారి కొత్తలంక సుధ తెలిపారు. ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, బ్లూస్టార్ ఏసీ/ డైకిన్ ఏసీ, ఫ్యూచర్ ప్రాపర్టీ సొల్యూషన్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ తదితర కంపెనీల్లో వివిధ హోదాల్లో 305 ఖాళీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ తదితర కోర్సులు పూర్తిచేసి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన స్త్రీలు/పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైనవారికి మంచి జీతంతోపాటు ఇతర వసతులు, రాయితీలు కంపెనీలు కల్పిస్తాయని చెప్పారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల బుధవారం ఉదయం 10.30 గంటలకు డీఎల్‌టీసీ శిక్షణా కేంద్రం వద్దకు తమ బయోడేటా, సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని కె.సుధ తెలిపారు.

క్లాస్‌వర్క్ పక్కాగా నిర్వహించాలి: వీసీ



క్లాస్‌వర్క్ పరిశీలనలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతున్న వీసీ కేఆర్ రజనీ

ఎచ్చెర్ల క్యాంపస్: విశ్వవిద్యాలయంలో క్లాస్‌వర్క్ పక్కాగా నిర్వహించాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేఆర్ రజిని అన్నారు. ఆమె సోమవారం వర్సిటీలోని ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ కాలేజీల్లో క్లాస్‌వర్క్‌ను తనిఖీ చేశారు. పిల్లల హాజరు పట్టీలను పరిశీలించారు. తక్కువ మంది హాజరైన కోర్సులపై దృష్టిపెట్టాలని ప్రిన్సిపాళ్లకు సూచించారు. 75 శాతం కనీస హాజరు ఉండాల్సిందేనన్నారు. బోధకులు, విద్యార్థులు పూర్తిస్థాయిలో క్లాస్‌వర్క్‌కు హాజరు కావాలని సూచించారు. సెమిస్టర్ సిలబస్ మేరకు క్లాస్‌వర్క్, మిడ్ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఉండాలన్నారు. హాజరు లేకుండా విద్యార్థులను పరీక్షలకు అనుమతించటం కుదరదని చెప్పారు. ఆమె వెంట రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య ఉన్నారు.

వృత్తి నైపుణ్యం తప్పనిసరి: ఎస్పీ

ఎచ్చెర్ల క్యాంపస్: మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసుల్లో వృత్తి నైపుణ్యం తప్పనిసరిగా ఉండాలని ఎస్పీ జీఆర్ రాధిక అన్నారు. ఎచ్చెర్ల ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో సోమవారం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు 15 రోజుల ప్రత్యేక మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్త విషయాలు తెలుసుకోవటం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం, ఏకాగ్రతకు, ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వృత్తిలో వచ్చిన మార్పులు, నూతన చట్టాలు వంటివి తెలుసుకోవాలని సూచించారు. వ్యక్తిగతంగా నైపుణ్యాలు పెంచుకుంటే వృత్తిలో రాణించటంతో పాటు, పోలీస్‌శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు.

మందస: వైఎస్సార్ ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు (ఇన్‌సెట్లో) వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మాట్లాడుతున్న రాష్ట్రమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



జన సంబరం

ఎవరి ప్రమేయం లేకుండా అర్హుల ఖాతాలో డబ్బులు పడడం, అధికారితోపాటు నాయకుడు కూడా నడివీధికి వచ్చి ఇబ్బందులు తెలుసుకోవడం, సంక్షేమ పథకం కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకపోవడం.. వైఎస్సార్ సీపీ పాలనలో జనం మెచ్చిన మార్పులివి. అందుకే ఆసరా సంబరాలకు అతివలు పోటెత్తుతున్నారు. తమకు అందిన సాయానికి కృతజ్ఞతగా సీఎం వైఎస్ జగన్‌ను వేనోళ్ల కీర్తిస్తూ దీవిస్తున్నారు. జనమే ఇంధనమై సభలను దిగ్విజయంగా నడిపిస్తున్నారు.

మహిళా పక్షపాత ప్రభుత్వమిది..

గతంలో జన్మభూమి కమిటీలు దోచుకుతిన్నాయి. నేడు అన్ని పథకాలు అర్హులకు పారదర్శకంగా అందుతున్నాయి. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, కల్యాణమస్తు, ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరుమీదుగానే సీఎం వైఎస్ జగన్ అందజేస్తున్నారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం. – సీదిరి అప్పలరాజు, మంత్రి

(మందసలో నిర్వహించిన ఆసరా సంబరాల్లో..)



మెళియాపుట్టి: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్



సారవకోట: మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కవిటి: ఆసరా సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో నిర్వహించిన ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఇది సంక్షేమ ప్రభుత్వం



రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. మాది నవోదయ సంఘం. మా సంఘానికి రూ. 7.50 లక్షలు రుణమాఫీ వర్తించింది. చేయూత కింద రూ. 18,750 ఏటా వస్తోంది. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వర్తిస్తున్నాయి. అనేక పథకాలు లబ్ధి పొందిన మేము ఈ ప్రభుత్వాన్ని, జగనన్నను మార్చిపోలేము. – రమణమ్మ, పూడివలస

ప్రతి మహిళ మనసులో జగనన్న



ప్రతి మహిళ మనస్సులో జగనన్న ఉన్నారు. నాకు రుణమాఫీ వర్తించింది. అమ్మ ఒడి వస్తుంది. చేయూతవస్తుంది. నా భర్తను ఆరోగ్య శ్రీ కాపాడింది. ఇలా ప్రతి పథకాన్ని నేను పొందాను. అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వమిది. ప్రతి మహిళా జగన్‌మోహన్‌రెడ్డిని గుర్తించుకోవాలి. మేలు చేసిన వ్యక్తులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. – రాజేశ్వరి, ఇబ్రహీంబాద్



కోటబొమ్మాళి: సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



గార: హాజరైన వేలాది మంది డ్వాక్రా మహిళలు



బలగ మెట్టలో నిర్వహించిన కార్యక్రమంలో చెక్ అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

భవిత బాగుండాలంటే..

భవిష్యత్ తరాలు బాగుండాలన్నా, మహిళల జీవితాల్లో వెలుగులు ఉండాలన్నా, కుటుంబ ఆర్థిక అవసరాలు తీరాలన్నా వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి. వైఎస్ జగన్ ప్రభుత్వం మాటకు కట్టుబడి పనిచేసింది. చంద్రబాబుకు అధికారమిస్తే దోచుకున్నాడు.. వైఎస్ జగన్ జనం జీవన ప్రమాణాలు పెంచారు. – ధర్మాన ప్రసాదరావు, రెవెన్యూ మంత్రి

(శ్రీకాకుళం మండల పరిధిలో నిర్వహించిన ఆసరా సంబరాల్లో..)



శ్రీకాకుళం పీఎస్ఎన్ఎం స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో మహిళలు

బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలు



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2014–15 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎం.బాలాజీనాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. http:apbragcet.apcfss.in సైట్‌లో దరఖాస్తు చేయాలని ఆయన వివరించారు. ప్రవేశ పరీక్ష మార్చి 10 వతేదీ ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశాలకు, అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్‌కు ఉంటుందని పేర్కొన్నారు. 5వ తరగతిలో చేరేందుకు 2011 సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 2015 ఆగస్టు 31 వ తేదీ మధ్య పుట్టిన వారై ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు వయస్సు మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియెట్‌కు 2024 ఆగస్టు 31 నాటికి 17 ఏళ్లు దాటరాదని తెలిపారు. దరఖాస్తు దారు తండ్రికి వార్షిక ఆదాయం రూ.లక్ష దాటరాదని పేర్కొన్నారు. రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు.

గురుకులం	విద్యార్థులు	ఫోన్ నంబర్	5వ తరగతి సీట్లు	ఇంటర్ సీట్లు
దుప్పలవలస	బాలురు	9704550004	80	80
కంచిలి	బాలురు	9704550005	80	80
ఎచ్చెర్ల	బాలికలు	9704550006	80	80
పెద్దపాడు	బాలికలు	9704550007	80	80
నందిగాం	బాలికలు	9704550008	80	80
కొల్లివలస	బాలురు	9949356321	80	80
తామరాపల్లి	బాలికలు	9704550010	-	160
మందస	బాలికలు	9704550012	80	80
పాతపట్నం	బాలికలు	9676488008	80	80

నాడు సర్పంచ్.. నేడు న్యాయమూర్తి



జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సంతోషలక్ష్మి

వజ్రపుకొత్తూరు రూరల్: మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన కర్రి సంతోషలక్ష్మి న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. సంతోషలక్ష్మి ఇదివరకు సర్పంచ్‌గా కూడా సేవలు అందించారు. ఆ తర్వాత న్యాయ శాస్త్రం చదివి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే న్యాయమూర్తి కావాలన్న ఆశయంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు సోమవారం విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించి న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భర్త దువ్వాడ వెంకటకుమార్ చౌదరి ప్రోత్సాహంతో ఆమె విజయం సాధించారు. ఆమె న్యాయమూర్తిగా ఎంపిక కావడంపై అంబేడ్కర్ యూనివర్సిటీ పూర్వ వీసీ హనుమంతు లజపతిరాయ్, రాజ్యలక్ష్మి, పీఎసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ దువ్వాడ పద్మావతి, ఎంపీటీసీ బమ్మిడి రాజ్యలక్ష్మి, బి.మోహన్‌రావు, దువ్వాడ జయరాం చౌదరి తదితరులు అభినందనలు తెలియజేశారు.

స్పందనకు 318 అర్జీలు



స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జేసీ నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 318 అర్జీలు వచ్చాయి. వీటిని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఉప కలెక్టర్ జయదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణపతి రావు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అర్జీలు స్వీకరించారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలపై అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, మెప్మా పీడీ కిరణ్, డీఎస్ఓ వెంకటరమణ, డీఈఓ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.మీనాక్షి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ స్పందనకు 43 ఫిర్యాదులు

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్పీ స్పందన కార్యక్రమానికి 43 వినతులు అందాయి. ఈ ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఎస్పీ జీఆర్ రాధిక అధికారులను ఆదేశించారు. ఆమెతో పాటు అడిషనల్ ఎస్పీలు జె.తిప్పేస్వామి, టి.పి.విఠలేశ్వరరావు ఉన్నారు.



ఎస్పీ రాధికకు సమస్యను వివరిస్తున్న బాధితుడు

బాలబాలికలకు ఉచిత న్యాయ సేవలు

నరసన్నపేట: జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న, లేదా రిమాండ్ ఖైదీలుగా ఉన్న బాలబాలికలకు ఉచితంగా న్యాయ సేవలు అందించనున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సబ్‌జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. స్థానిక సబ్ జైల్‌ను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో పాటు శిక్ష అనుభవిస్తున్న వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. భోజన వసతి, ఆరోగ్య సేవలు అందుతున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. అలాగే 22 ఏళ్లలోపు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. అలాంటి వారు ఉంటే వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వారు కోరుకుంటే న్యాయవాదులను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట న్యాయవాదులు ఇంద్ర ప్రసాద్, మధుసూదనరావు, జి.వెంకటరమణ, ఎన్.రమేష్‌కుమార్, రోణంకి కృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



జైల్లో రిమాండ్ ఖైదీల నుంచి వివరాలు సేకరిస్తున్న సన్యాసినాయుడు

'జీడిపంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలి'

కాశీబుగ్గ: ఉద్దానంలో పండుతున్న జీడిపంటకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం ప్రకటించాలని వామపక్ష నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకట రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. పలాసలో వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. జీడి పప్పు ధర రోజురోజుకు ఆకాశాన్ని అంటుతుంటే జీడిపిక్క ధర పాతాళానికి పడి పోతోందని అన్నారు. జీడి పిక్కల 80 కిలోల బస్తాలు ఆర్బీకేలతో కొనుగోలు చేయించాలని, స్థానిక జీడిపిక్కలు పూర్తిగా కొనుగోలు చేసిన అనంతరం విదేశీ పిక్కలు దిగుమతికి అనుమతించాలని కోరారు. జీడి పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట, విష్ణుచక్రం, రాంపురం, కొత్తలింగుడు గ్రామాలలో భావనపాడు గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ డెవలప్‌మెంట్ కొరకు కేంద్ర పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వశాఖ (MoEF&CC) నుండి EIA నోటిఫికేషన్ 2006, నియమనిబంధనలను అనుసరించి MoEF&CC ప్రపోజల్ నెం. IA/AP/INFRA1/421536/2023 & ఇసి (EC) ఐడెంటిఫికేషన్ నెం. EC23A3501AP5303985N Dt.31-05-2023 ద్వారా పర్యావరణ అనుమతులు మంజూరు చేయడమైనది.
MoEF&CC చే మంజూరు చేయబడిన పర్యావరణ అనుమతుల సంబంధిత ప్రతులు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ వారి వద్ద ఉన్నవి మరియు www.parivesh.nic.in వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు తెలియచేయడమైనది.

Sd/- CEO,
AP Maritime Board, Vijayawada - 520013

వీసీతో పూర్వ పాలకమండలి సభ్యుల భేటీ

శ్రీకాకుళం కల్చరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ కేఆర్ రజినీని ఏయూ పూర్వ పాలక మండలి సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెను కలసిన వారిలో ఆంధ్ర విశ్వ విద్యాలయం పాలక మండలి పూర్వపు సభ్యులు డాక్టర్ జామి భీమశంకరరావు, లయన్ బరాటం లక్ష్మణరావు, కాకినాడ ఆదిత్య కళాశాలల డైరెక్టర్ బరాటం చక్ర వర్తి ఉన్నారు.

14 ఏళ్ల చీకట్లు తొలగాయి

కంచిలి: ఆ గిరిజన గ్రామం ఏర్పాటై 14 ఏళ్లు గడుస్తోంది. ఇన్నాళ్లుగా ఎంతమందిని అడిగినా ఆ ఊరికి విద్యుత్‌సదుపాయం ఏర్పాటు చేయలేకపోయారు. గడపగడపకూ మన ప్రభుత్వం పుణ్యమా అని ఆ ఊరు ఇప్పుడు విద్యుత్ వెలుగులు చూస్తోంది. కంచిలి మండలంలోని నువాగడ గిరిజన పంచాయతీ పరిధి నువాసాయి గ్రామంలో పరిస్థితి ఇది. ఈ గ్రామంలో ఇటీవల గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు కరెంటు గురించి ప్రస్తావించడంతో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ దృష్టిలో పెట్టారు. దీంతో ఆమె ఆదేశాల మేరకు స్థానిక ఎలక్ట్రికల్ అధికారుల ప్రోత్సాహంతో ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. సోమవారం ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సదుపాయాన్ని ప్రారంభించారు. అలాగే మండలంలోని బొగాబెణి గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో నువాగడ సర్పంచ్ సవితా గొమాంగో, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం, పార్టీ నేతలు లడ్డుకేశవ పాత్రో, ప్రకాష్ చంద్ర పండా, కొయిరా గౌడో, రమేష్ గౌడో, ఉజ్వల గౌడో, రుషి భుయా, గ్రామస్తులు పాల్గొన్నారు.



నువాసాయి గ్రామంలో విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

'నిత్యం అప్రమత్తంగా ఉండాలి'

శ్రీకాకుళం క్రైమ్ : రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో డిపో-1 గ్యారేజీ ఆవరణలో డ్రైవర్లకు, సిబ్బందికి, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా డీటీసీ (రవాణా కమిషనర్) మంగాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని, డ్రైవర్లు తమ దృష్టంతా రహదారిపైనే కేంద్రీకరించాలని, ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో మద్యం సేవించరాదని, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. విద్యార్థులు బస్సుల్లో ఫుట్‌పాత్ ప్రయాణం చేయరాదని, రన్నింగ్ బస్సుల్లో ఎక్కడం గానీ, దిగడం కానీ చేయరాదన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, రెండు డిపోల మేనేజర్లు పీబీ మల్లికార్జున రాజు, ఎస్ఎస్ఆర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు, కార్యాలయ, సెక్యూరిటీ సిబ్బంది, అసోసియేషన్ల ప్రతినిధులు, కాకినాడ ఆదిత్య కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విజేత ఐ ఆస్పత్రి వారితో సిబ్బందికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

పొందూరు: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారని జీఆర్‌పీ హెచ్‌సీ చక్రధరరావు తెలిపారు. ప్రమాదవశాత్తు రైలు నుంచి పడిపోయి ఉంటాడని భావిస్తున్నామని పేర్కొన్నారు. మృతుడు ఎరుపు రంగు షర్ట్, నలుపు రంగు నైట్ ఫాంట్ వేసుకున్నాడని చెప్పారు. మృతుని గొంతు వద్ద పుట్టుమచ్చ, పొట్టపైన పెద్ద పుట్టుమచ్చ ఉన్నాయని చెప్పారు. మృతుడిని గుర్తుపట్టిన వారు 9491106219 నంబర్‌కు ఫోన్‌చేయాలని కోరారు.

ఆటో నుంచి జారి పడి వ్యక్తి దుర్మరణం



బమ్మిడి అన్నయ్య

మెళియాపుట్టి: ఆటో నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కరజాడ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల మేరకు.. కరజాడ గ్రామానికి చెందిన బమ్మిడి అన్నయ్య(54) కొంత మంది గ్రామస్తులతో కలసి నందిగాం మండలం హరిదాసుపురం గ్రామానికి చెందిన ఓ కుటుంబానికి పరామర్శకు బయల్దేరాడు. ఆటో వెనుక కూర్చోవడంతో కరజాడ గ్రామం నుంచి బయల్దేరి కొద్దిదూరం వెళ్లేసరికి జారిపడిపోయారు. దీంతో తలకు తీవ్రగాయమైంది. వెంటనే కరజాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పాతపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బైక్ నుంచి జారిపడి మహిళ..

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబడాం పాతజాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. సంతబొమ్మాళి మండలానికి చెందిన జి.నీలమ్మ (48) అనే మహిళ చినబడాంలో ఉన్న క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్ వద్దకు ప్రార్థనల కోసం వచ్చారు. ప్రార్థనలు అయిపోయాక ఓ పాస్టర్ బైక్‌పై తిరిగి వెళ్తుండగా దారిలో బండి నుంచి ఆమె జారి పడిపోయారు. వెంటనే ఆమెను 108 వాహనంలో పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ ఆమె మృతి చెందారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగావళిలో పడి వృద్ధుడు..

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా కేంద్రంలో ఓ వృద్ధుడు నాగావళిలో దిగి మూర్ఛ రావడంతో అక్కడే ప్రాణాలు వదిలేశారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగిరెడ్డి లక్ష్మణరావు చెప్పిన వివరాల మేరకు.. నగరంలోని జబ్బావీధికి చెందిన జమ్మా ఎర్రయ్య (56) రామలక్ష్మణ దరిలో ఓ మిఠాయి దుకాణంలో కూలీ పనిగా పని చేస్తున్నారు. ఈయనకు భార్య చిన్నమ్మ, వివాహమైన కుమార్తె, ఐటీఐ చదువుతున్న కుమారుడు ఉన్నారు. ఎర్రయ్యకు మూర్ఛ వ్యాధి ఉంది. విశాఖ మానసిక చికిత్సాలయంలో కొన్నేళ్లు చికిత్స కూడా చేసుకున్నారు. ఇంటికొచ్చి ఆరు నెలలుగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బహిర్భూమికని వెళ్లిన ఎర్రయ్య నదిలో దిగే సమయానికి మూర్ఛ రావడంతో మునిగిపోయాడు. స్థానికులు చూసి ఆయన భార్యతో పాటు 108కు సమాచారం అందజేశారు. 108 సిబ్బంది వచ్చి ఎర్రయ్య మృతి చెందినట్లు చెప్పడంతో భార్య కన్నీరు మున్నీరయ్యారు. రెండో పట్టణ ఎస్ఐ లక్ష్మణరావు ఘటనాస్థలిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) ప్రకారం నోటీసు (స్థిరాస్తుల కొరకు)

క్రింది సంతకందారుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజులలోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు / హామీదారులు / సహ-ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారుడు దిగువ తెలిపిన తేదీలలో లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలు / హామీదారులు / సహ-ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ-ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించగలరు.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

నోటీసు, ఋణగ్రహీతల వివరములు

1) సంచాం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08941-255128

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ ఆక్యంపూడి బంగారు రాజు, తండ్రి. రామారావు, మరువాడ గ్రామం మరియు పంచాయితీ, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532409. 2) శ్రీ ఆక్యంపూడి రామారావు, తండ్రి. లేటు బంగారు అప్పుడు, దగ్గరలో గల డి.నెం.1-51, మరువాడ గ్రామం మరియు పంచాయితీ, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532409.
బకాయి సొమ్ము : తేది.07.09.2023 నాటికి రూ.16,63,878.09 పై (అక్షరాల పదహారు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 07.09.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 24.01.2024

స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, మరువాడ గ్రామం, గవర్నమెంట్ హై స్కూల్ దగ్గర, సర్వే నెం.62/10 వద్ద గల మొత్తం విస్తీర్ణం 555.10 చ॥గ॥లులోని దస్తావేజు నెం.507/2016 ప్రకారం 175.55 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ భూమి మరియు దస్తావేజు నెం.274/2016 ప్రకారం 379.55 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ ఆక్యంపూడి బంగారు రాజు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : గవర్నమెంట్ స్కూల్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు : పంచాయితీ రోడ్డు, పడమర : శ్రీ జె. బంగారు రాజు గారి ఖాళీ భూమి, దక్షిణం : శ్రీ జె. బంగారు రాజు గారి ఖాళీ భూమి.

2) బైరిసింగుపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-232122

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ బొన్నాడ సురేష్, తండ్రి. లచ్చుము, డోర్ నెం.1-18, మెయిన్ కాలనీ, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407. 2) శ్రీ పతివాడ సన్యాసి, తండ్రి. సూరయ్య, డోర్ నెం.1-18, మెయిన్ కాలనీ, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407. 3) శ్రీ అంబిల్ల అప్పలరాజు, తండ్రి. అప్పల నాయుడు, డోర్ నెం.4-98, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407.
బకాయి సొమ్ము : తేది.03.10.2023 నాటికి రూ.4,28,288/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 03.10.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 24.01.2024

మరియు

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ బొన్నాడ సురేష్, తండ్రి. లచ్చుము, డోర్ నెం.1-18, మెయిన్ కాలనీ, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407. 2) శ్రీ పతివాడ సన్యాసి, తండ్రి. సూరయ్య, డోర్ నెం.1-18, మెయిన్ కాలనీ, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407. 3) శ్రీ కామరు నారాయణ రావు, తండ్రి. రాములు లేటు, డోర్ నెం.1-23, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532407.
బకాయి సొమ్ము : తేది.03.10.2023 నాటికి రూ.4,05,556.58 పై (అక్షరాల నాలుగు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఆరు రూపాయల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 03.10.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 24.01.2024

స్థిరాస్తి వివరములు
ప్రైమరీ సెక్యూరిటీ : బ్యాంకుకు తనఖా ఉంచబడిన ఆస్తులు మరియు హైపోథికేషన్ యొక్క మిషనరీ
కొలేటరల్ సెక్యూరిటీ : శ్రీకాకుళం జిల్లా, రణస్థలం సబ్-డివిజన్, లావేరు మండలం, వెంకటాపురం పంచాయితీ, వెంకటాపురం గ్రామం, అడపాక రోడ్డు, సర్వే నెం.69-3 వద్ద గల 97.13 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన రూరల్ భూమి మరియు ఆర్.సి.సి. రూఫ్ భవనం శ్రీ బొన్నాడ సురేష్, తండ్రి. లచ్చుము గారికి చెందినది. హద్దులు : తూర్పు : మండల కన్నమ్మ గారి హౌస్ ఫౌండేషన్, పడమర : మండల తవిటి రాజు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : అడపాక రోడ్డు, దక్షిణం : పతివాడ సన్యాసి గారి ఇల్లు.

3) హరిపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-237004

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ కొనారి పాపారావు (లేటు), తండ్రి. శ్రీ కె. గన్నెయ్య (లేటు), ఇంటి నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532218 (దరఖాస్తుదారు). 2) శ్రీమతి కొనారి నిర్మల, భర్త. శ్రీ కొనారి పాపారావు (లేటు), ఇంటి నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532218 (సహ-దరఖాస్తుదారు). 3) శ్రీ కొనారి గణేష్ (మైనర్), తండ్రి. శ్రీ కొనారి పాపారావు (లేటు), ఇంటి నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532218 (మరణించిన వారి చట్టరీత్యా వారసులు).
బకాయి సొమ్ము : తేది.15.09.2023 నాటికి రూ.14,59,224.88 పై (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 25.09.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 24.01.2024

స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, రెయ్యిపాడు గ్రామం & పంచాయితీ, సర్వే నెం.111/2 లోని 171.11 చ॥గ॥లు / 1540 చ॥అ॥లు విస్తీర్ణంలోని భూమితో పాటు గ్రౌండ్ ఫ్లోర్ భవనం శ్రీ కొనారి పాపారావు (లేటు) గారికి చెందినది. హద్దులు : తూర్పు : కొనారి మల్లేసు గారి ఖాళీ స్థలం, పడమర : సూల ముసలయ్య గారి స్థలం, ఉత్తరం : కొనారి మల్లేసు గారి స్థలం మరియు ఆర్ & బి రోడ్డు, దక్షిణం : కొనారి రామారావు, కామయ్య ఇతరులు యొక్క స్థలం.

4) RCB శ్రీకాకుళం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-222422

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ కళ్యాణి రాజేష్, తండ్రి. లేటు నారాయణ, డోర్ నెం.14-9-16, హరిజన వీధి, సి బి రోడ్డు, శ్రీకాకుళం-532001. 2) శ్రీ బొడ్డి రమేష్, తండ్రి. మూర్తి, 13-21-152/16, దమ్మల వీధి, వరలక్ష్మి గుడి దగ్గర, శ్రీకాకుళం-532001.
బకాయి సొమ్ము : తేది.30.09.2022 నాటికి రూ.2,03,255/- (అక్షరాల రెండు లక్షల మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 07.10.2022 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 25.01.2024

మరియు

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) మెస్సర్స్ నిర్మల్ డిజిటల్స్, ప్రొప్రయిటర్ కళ్యాణి రాజేష్, తండ్రి. లేటు కె. నారాయణ, డోర్ నెం.14-9-16, హరిజన వీధి, సి బి రోడ్డు, శ్రీకాకుళం-532001. 2) శ్రీ బొడ్డి రమేష్, తండ్రి. మూర్తి, 13-21-152/16, దమ్మల వీధి, వరలక్ష్మి గుడి దగ్గర, శ్రీకాకుళం-532001.
బకాయి సొమ్ము : తేది.02.10.2022 నాటికి రూ.2,21,916.85 పై (అక్షరాల రెండు లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల పదహారు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 07.10.2022 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 25.01.2024

స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ యొక్క అధికార పరిధి, శ్రీకాకుళం మండలం మరియు జిల్లా, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం టౌన్, పాత శ్రీకాకుళం వార్డు, మున్సిపల్ సిమెంట్ రోడ్డు హరిజన వీధి యొక్క ఉత్తరం వైపున మరియు కలెక్టర్ బంగ్లా రోడ్డు యొక్క తూర్పు వైపున వద్ద గల టి.ఎస్.నెం.745, ఆర్.ఎస్.నెం.308/59 ప్రకారం 89.73 చ॥గ॥లు లేదా 75.01 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం నందు 550.25 చ॥అ॥లుతో గల రెండు పోర్షన్ల ఆర్.సి.సి. ఇల్లు. కొలతలు : తూర్పు నుండి పడమర : ఉత్తరం వైపున : 17 అ॥ల 1 అంగుళం లేదా 5.207 మీ॥లు, తూర్పు నుండి పడమర : దక్షిణం వైపున : 18 అ॥ల 5 అంగుళములు లేదా 5.613 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 45 అ॥లు 6 అంగుళములు లేదా 13.885 మీ॥లు.
మొత్తం విస్తీర్ణం 89.73 చ॥గ॥లు లేదా 75.01 చ॥మీ॥లులోని 550.25 చ॥అ॥లుతో గల ఆర్‌సిసి రెండు పోర్షన్‌ల ఇల్లు పాత డోర్ నెం. 14-6-13/1, 14-6-13/2, కొత్త డోర్ నెం.14-9-16, అసెస్‌మెంట్ నెం.1085014552, కరెంట్ సర్వీస్ నెం.023091 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు : ఉత్తరం : చంటి మేస్త్రీ స్థలంలోని నిర్మించిన ప్రహారీ గోడ, తూర్పు : ఈ ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ మరియు లోపింటి విజయ గారి ఇల్లు, పడమర : ఈ ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ మరియు దాసరి ఆనంద రావు గారి ఇల్లు, దక్షిణం : మున్సిపల్ సిమెంట్ రోడ్డు.

5) వెంకటాపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-270288

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) కూన గోవింద రావు, తండ్రి. సత్యనారాయణ (లేటు), 2-136, వెంకటాపురం, కుశాలపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532410. 2) శ్రీమతి కూన రాధ, భర్త. గోవింద రావు, 2-136, వెంకటాపురం, కుశాలపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532410.
బకాయి సొమ్ము : తేది.19.08.2023 నాటికి రూ.30,16,325.13 పై (అక్షరాల ముప్పై లక్షల పదహారు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 19.08.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 25.01.2024

స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, ఎచ్చెర్ల మండలం, కుశాలపురం పంచాయితీ, వెంకటాపురం గ్రామం, సర్వే నెం.85/25 భాగం వద్ద గల స్థలం విస్తీర్ణం 283.14 చ॥గ॥లులోని ప్రతి అంతస్తు ప్లింత్ ఏరియా 926.32 చ॥అ॥లుతో గల జి+2 భవనం. హద్దులు : ఉత్తరం : అన్నెపు వెంకట రమణమూర్తి గారి ఖాళీ స్థలం, దక్షిణం : పడిస ఆంజనేయులు గారి ఖాళీ స్థలం, తూర్పు : మూల జగన్నాథం మరియు ఇతరులు యొక్క ఖాళీ స్థలం, పడమర : సిసి రోడ్డు.

6) ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ మూల కాళిదాస్, తండ్రి. రాతయ్య (లేటు), ఫ్లాట్ నెం.83 ఎదురుగా, షిరిడీ సాయి నగర్, బలగ, శ్రీకాకుళం, అం.ప్ర-532001. 2) శ్రీ తమ్మినేని గోవింద రావు, తండ్రి. రాజారావు నాయుడు, 1-118, మెయిన్ వీధి, రావలి, వాల్తేరు, శ్రీకాకుళం, అం.ప్ర-532168.
బకాయి సొమ్ము : తేది.19.08.2023 నాటికి రూ.14,71,570.63 పై (అక్షరాల పద్నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల డెబ్బై రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.
డిమాండ్ నోటీసు తేది : 19.08.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 25.01.2024

స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, H/o కుశాలపురం, అసెస్‌మెంట్ నెం.1206, వెంకటాపురం గ్రామంలోని విస్తీర్ణం తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున 18.5 అ॥లు దక్షిణం వైపున 16 అ॥లు సుమారు 17.25 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 72 అ॥లు, సర్వే నెం.85-34 లోని 138.00 చ॥గ॥లు విస్తీర్ణంతో గల నివాసయోగ్యమైన భూమి మరియు భవనం గ్రౌండ్ ఫ్లోర్ : 655.52 చ॥అ॥లు, 1వ అంతస్తు : 655.52 చ॥అ॥లు, మొత్తం : 1311.04 చ॥అ॥లు శ్రీ మూల కాళిదాస్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : కూన వరహాలు గారికి అమ్మిన ఖాళీ స్థలం, దక్షిణం : కూన మోహన రావు మరియు ఇతరులు యొక్క ఖాళీ స్థలం, పడమర : కూన మోహన రావు మరియు ఇతరులు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డు.

తేది : 29.01.2024
స్థలం : శ్రీకాకుళం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాకుళం రీజియన్

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.14.02.2024 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1) గంగువారి సిగడం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08941-255128

ఋణగ్రహీతలు : యూనిట్ నెం. 1) మెస్సర్స్ రాజ్యలక్ష్మి క్రషర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, యూనిట్ చిరునామా : సర్వే నెం.298-21, మెయిన్ రోడ్డు, పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. ప్రొప్రయిటరు : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త. వెంకట రమణ మూర్తి, డి నెం.1-15, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు, పొందూరు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. సహ-పూచీదారు : శ్రీ పప్పల వెంకట రమణ మూర్తి, తండ్రి. నారాయణ మూర్తి, డి నెం.1-15, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు, పొందూరు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. యూనిట్ నెం. 2) మెస్సర్స్ శ్రీ ఎమ్ పి బాలాజీ స్టోన్ క్రషర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ పి. వెంకట రమణ మూర్తి, యూనిట్ చిరునామా : సర్వే నెం.299-8, మెయిన్ రోడ్డు, పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. ప్రొప్రయిటరు : శ్రీ పప్పల వెంకట రమణ మూర్తి, తండ్రి. నారాయణ మూర్తి, డి నెం.1-15, మెయిన్ రోడ్డు, పొందూరు గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. సహ-పూచీదారు : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త. వెంకట రమణ మూర్తి, డి నెం.1-15, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు, పొందూరు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. యూనిట్ నెం.3) మెస్సర్స్ శ్రీ విజయ దుర్గ రా మెటీరియల్ సప్లయర్, ప్రొప్రయిటర్ : శ్రీమతి సీపాన స్వాతి, యూనిట్ చిరునామా: సర్వే నెం.27-1, మెయిన్ రోడ్డు, పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. ప్రొప్రయిటరు : శ్రీమతి సీపాన స్వాతి, మెయిన్ రోడ్డు, బాలాజీ థియేటర్ ప్రక్కన, పొందూరు గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168. సహ-పూచీదారు : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త. వెంకట రమణ మూర్తి, డి నెం.1-15, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు, పొందూరు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532168.
బకాయి మొత్తం : తేది.31.10.2023 నాటికి రూ.1,33,78,409.01 పై (అక్షరాల ఒక కోటి ముప్పై మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల తొమ్మిది రూపాయల ఒక పైసా మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, పొందూరు గ్రామం, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు, బాలాజీ థియేటర్ మరియు పాత ఎస్.బి.ఐ బ్రాంచ్ దగ్గరలో, డోర్ నెం.1-15 సర్వే నెం.203 వద్ద గల 2771.58 చ॥గ॥లు విస్తీర్ణంలోని కమర్షియల్ ఖాళీ స్థలం. హద్దులు : ఉత్తరం : బండ్ల దారి, దక్షిణం : పొట్నూరు శ్రీనివాస రావు యొక్క స్థలం, తూర్పు : టేకి నాగరాజు యొక్క గోడౌన్, పడమర : చిడ్డివలస జూట్ మిల్స్ యొక్క స్థలం.
రిజర్వు ధర : రూ.1,15,10,000/- | ధరావత్తు : రూ.11,51,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,15,000/-

2) సోంపేట బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-234319

ఋణగ్రహీతలు : 1) శ్రీ పొందూరు సత్యనారాయణ, తండ్రి. పి. మాధవ రావు, శ్రీ సైన వీధి, సోంపేట, శ్రీకాకుళం-532 284, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీమతి పొందూరు రాజేశ్వరి, భర్త. సత్యనారాయణ, డోర్ నెం.2-124, పొందర వీధి, సోంపేట, శ్రీకాకుళం-532 284, ఆంధ్రప్రదేశ్.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.5,21,892.63 పై (అక్షరాల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ డివిజన్, సోంపేట మండలం, సోంపేట గ్రామం, పొందర వీధి యొక్క ఉత్తరం వైపున, డోర్ నెం. 2-113 వద్ద గల 49 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ పొందూరు సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు : రెల్ల డిల్లేశ్వరి యొక్క ఇల్లు, పడమర : దేవాద పొట్టమ్మ యొక్క ఇల్లు, ఉత్తరం : బంగు కామేష్ యొక్క పెరడు, దక్షిణం : వీధి రాజమార్గం (రోడ్డు).
రిజర్వు ధర : రూ.9,23,000/- | ధరావత్తు : రూ.93,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3) రాజాపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-236137

ఋణగ్రహీతలు : 1) శ్రీ ఈగల బాలకృష్ణ, తండ్రి. ఈగల నారాయుడు, 2వ లేన్, సహాలాలపుట్టుగ, సవాసనపుట్టుగ, కవిటి మండలం-532322, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర. 2) శ్రీ లంద చంద్రమణి, తండ్రి. ఎల్. జగన్నాయకులు లేటు, ఎస్.ఆర్.సి. పురం, ఎం.ఆర్.ఓ ఆఫీస్ పోస్ట్ / మండలం దగ్గర, కంచిలి, శ్రీకాకుళం జిల్లా, అం.ప్ర-532290.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.4,33,358.72 పై (అక్షరాల నాలుగు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, లండరిపుట్టుగ పంచాయితీ, సవాసనపుట్టుగ ఈస్ట్, సిలగాం మధుర, ఓవర్ సర్వే నెం.202/3ఎ (202/3) వద్ద గల 128.88 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ ఈగల బాలకృష్ణ, తండ్రి. ఇ. నారాయుడు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : ఈగల నారాయుడు గారి స్థలం, దక్షిణం : రోడ్డు, తూర్పు : ఈగల నారాయుడు గారి స్థలం, పడమర : సర్తు లచ్చయ్య గారి స్థలం.
రిజర్వు ధర : రూ.4,23,000/- | ధరావత్తు : రూ.43,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

4) ఋణగ్రహీతలు : 1) శ్రీ కర్రి అశోక్ కుమార్, తండ్రి. కర్రి పూర్ణ వాసులు, డోర్ నెం.15-13, కర్రిపుట్టుగ గ్రామం, మడియారిపుట్టుగ, సహాలాల పుట్టుగ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532290. 2) శ్రీ కర్రి పూర్ణ వాసులు, తండ్రి. కర్రి కామయ్య, డోర్ నెం.15-13, కర్రిపుట్టుగ గ్రామం, మడియారిపుట్టుగ, సహాలాల పుట్టుగ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532290. 3) శ్రీ కర్రి తుంబయ్య, తండ్రి. కర్రి కామయ్య, డోర్ నెం.15-13, కర్రిపుట్టుగ గ్రామం, మడియారిపుట్టుగ, సహాలాల పుట్టుగ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532290.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.14,81,849.17 పై (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, సాలిగం, రెవెన్యూ గ్రామం, సహాలాల పుట్టుగ పంచాయితీ, మడియారిపుట్టుగ గ్రామం, డోర్ నెం.15-13 దగ్గర, సర్వే నెం.483/1లోని 166.66 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ కర్రి అశోక్ కుమార్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : కర్రి తుంబయ్య గారి కొబ్బరి తోట, పడమర : కర్రి పూర్ణవాసులు గారి స్థలం, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : కర్రి తుంబయ్య గారి కొబ్బరి తోట.
రిజర్వు ధర : రూ.19,00,000/- | ధరావత్తు : రూ.1,90,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

5) ఋణగ్రహీత : 1) శ్రీ పడ్డి రాజేష్, తండ్రి. పి. కామ రాజు, ఇంటి నెం.3-106, పడ్డిపుట్టుగ, కవిటి మండలం, కపసకుడి, శ్రీకాకుళం జిల్లా-532322. 2) శ్రీ పడ్డి కామ రాజు, ఇంటి నెం.3-106, పడ్డిపుట్టుగ, కవిటి మండలం, కపసకుడి, శ్రీకాకుళం జిల్లా-532322
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.9,55,733/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే)తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం నందలి కపసకుడి గ్రామము & పంచాయితీలో గల సర్వే నెం.109/3 లోని డోర్ నెం.3-106, ముత్యాలపేట వద్ద 97.2 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు అందలి (జి+1) భవనము శ్రీ పడ్డి రాజేష్, తండ్రి.పడ్డి కామరాజు గారి పేరున ఉన్న ఆస్తి హద్దులు : తూర్పు : పడ్డి జగ్గా రావు యొక్క ఆర్.సి.సి. ఇల్లు, దక్షిణం : రోడ్డు, పడమర : బరల చిరంజీవి యొక్క ఆర్.సి.సి. ఇల్లు, ఉత్తరం : రోడ్డు.
రిజర్వు ధర : రూ.10,00,000/- | ధరావత్తు : రూ.1,00,00/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

6) ఎచ్చెర్ల బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-281946

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి ఇలాకాల వేణుమాధవి, భర్త. సూర్య నారాయణ, ఇ.నెం.12-16-28, రామ మందిర్ దగ్గర, గూడపాలెం, శ్రీకాకుళం-532001. 2) శ్రీ సాంబరిక సూర్యనారాయణ, తండ్రి. నీలయ్య, ఇ.నెం.12-16-28, రామ మందిర్ దగ్గర, గూడపాలెం, శ్రీకాకుళం-532001.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.15,42,937.90 పై (అక్షరాల పదిహేను లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయల తొంభై పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : అం.ప్ర. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలంలోని ఫరీద్‌పేట గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.572/31 భాగం మరియు 33 భాగం వద్ద గల 167 చ॥గ॥లు అనగా 139.62 చ॥మీ॥లు విస్తీర్ణంలోని 10 చ॥గ॥లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల స్థలంలోని శ్రీ కనక మహాలక్ష్మి రెసిడెన్సీ నందు మొదటి అంతస్తులోని (ఫ్లాట్ యొక్క విస్తీర్ణం - 840 చ॥అ॥లు) ఫ్లాట్ ఎఫ్5 తో ఉన్న శ్రీమతి ఇలాకాల వేణు మాధవి గారికి చెందినది. మొత్తం భవనం హద్దులు : తూర్పు : ఫ్లాట్ ఏ-18, పడమర : సొసైటీ రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.బి-6, దక్షిణం : ఫ్లాట్ నెం.బి-8. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-5 యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎఫ్-6, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎఫ్-4.
రిజర్వు ధర : రూ.8,43,000/- | ధరావత్తు : రూ.84,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

7) బలగ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-225855

ఋణగ్రహీత : శ్రీ పుసుకు రామారావు, తండ్రి. దాలయ్య, నివాసం వీధి నెం.5, ఆదివారంపేట, బలగ, శ్రీకాకుళం జిల్లా.
సహ-దరఖాస్తుదారు : శ్రీమతి పి. పద్మావతి, భర్త. పుసుకు రామారావు, నివాసం వీధి నెం.5, ఆదివారంపేట, బలగ, శ్రీకాకుళం జిల్లా.
సహ-పూచీదారు : శ్రీమతి ఇలాకాల వేణు మాధవి, భర్త. సూర్యనారాయణ, నివాసం డోర్ నెం.12-16-28, గూడపాలెం, గ్రెవేటి వీధి, శ్రీకాకుళం.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.18,23,005.42 పై (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై మూడు వేల ఐదు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం, ఎచ్చెర్ల, పరం లే-అవుట్ దగ్గర, కనకమహాలక్ష్మి గుడి దగ్గర, శ్రీ కనక మహాలక్ష్మి రెసిడెన్సీ (గ్రూప్ హౌస్) నందు ప్లాట్ నెం.బి7 వద్ద గల 167 చ॥గ॥లులోని 1/17 వ వంతు వాటాతో ఉన్న 9.82 చ॥గ॥లులోని ప్లింత్ ఏరియా 675 చ॥అ॥లుతో గల గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.జి-5 నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ పుసుకు రామారావు గారికి చెందినది. మొత్తం భవనం హద్దులు : తూర్పు : ఇతరుల యొక్క స్థలం, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.జి6, దక్షిణం : ఫ్లాట్ నెం.జి4.
రిజర్వు ధర : రూ.9,86,000/- | ధరావత్తు : రూ.99,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 14-02-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 29.01.2024
స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

SBI

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా

స్వాధీనత ప్రకటన (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ వెంపటాపు రాజేష్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం.13-5-12 & 13-5-13, బలగ వీధి, బొడెమ్మ కోవెల దగ్గర, గోల్కొండ రేవు రోడ్డు, శ్రీకాకుళం టౌన్ & మున్సిపాలిటీ, శ్రీకాకుళం జిల్లా. వేరొక చిరునామా: తులసీ ట్రేడర్స్, ఇలిసిపురం, రైతు బజార్ దగ్గర, శ్రీకాకుళం జిల్లా. (హోమ్ లోన్ : 38257174905, టాప్-అప్: 38257241679, సురక్ష : 38332639584) వారు తేది. 09-11-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,58,956/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.10-11-2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా 09-11-2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.18.11.2023న సాక్షి, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది..

ఋణగ్రహీత/హామీదారులు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 6 మరియు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.24-01-2024న సింబాలిక్ స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.09-11-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,58,956/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.10-11-2023 నుండి వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చర మరియు స్థిరాస్తుల వివరములు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం టౌన్ & మున్సిపాలిటీ, పాత శ్రీకాకుళం వార్డు, బలగ వీధి యొక్క పడమర వైపున వద్ద 109.47 చ॥గ॥లు (ఐటమ్ నెం.1 - 53.08 చ॥గ॥లు + ఐటమ్ నెం.2 - 80.55 చ॥గ॥లు) విస్తీర్ణంలో ఎస్.సి. నెం.లు 28109, 10199, అసెస్‌మెంట్ నెం.1085000482, పాత టి.ఎస్.నెం.203, కొత్త టి.ఎస్.నెం.297/0, డోర్ నెం.లు 13-5-12 & 13-5-13తో ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది అంతస్తు & మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ వెంపటాపు రాజేష్, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం. 1025/2011, తేది:22-02-2011). ఐటమ్ నెం.1 (ఆర్‌సిసి భవనం) హద్దులు: తూర్పు నుండి పడమర: 22.9 అ॥లు (6.918 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 21 అ॥లు (6.384 మీ॥లు), మొత్తం : 53.08 చ॥గ॥లు (44.39 చ॥గ॥లు): తూర్పు: భోగి చిన్నారావు గారి ఇంటికి మరియు ఈ ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ. పడమర: గరుగు భాస్కరరావు గారి ఇంటికి మరియు ఈ ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ. ఉత్తరం: అల్లంశెట్టి శ్రీనివాసరావు గారికి చెందిన ఆర్‌సిసి రూఫ్డ్ భవనం, దక్షిణం : మున్సిపల్ రోడ్డు. ఐటమ్ నెం.2 (టిన్ షీట్ ఇల్లు) హద్దులు: తూర్పు నుండి పడమర: 25 అ॥లు (7.6 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 29 అ॥లు (8.81 మీ॥లు), మొత్తం : 80.55 చ॥గ॥లు (67.37 చ॥గ॥లు): తూర్పు: దారి (రోడ్డు), పడమర: మైలపల్లి రాంబాబు గారి ఇంటికి మరియు ఈ ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం : మున్సిపల్ రోడ్డు.

తేది : 24-01-2024
ప్రదేశం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
